నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT
యాదాద్రి భువనగిరి
సోమవారం 6 నవంబర్ 2023
MONDAY, NOVEMBER 6, 2023
YADADRI BHUVANAGIRI
పేజీలు PAGES : 12

# సకల వసతుల జిల్లా దవాఖాన

## కార్పొరేట్ స్థాయిలో సర్కారు వైద్యం



భువనగిరిలోని జిల్లా కేంద్ర దవాఖానలో టీ డయాగ్నోస్టిక్ భవనం

4లో..

- నవజాత శిశు సంరక్షణ యూనిట్ ఏర్పాటు
- తెలంగాణ డయాగ్నోస్టిక్‌లో వివిధ రకాల వైద్య పరీక్షలు
- కిడ్నీ బాధితులకు భరోసాగా డయాలసిస్ సెంటర్
- అందుబాటులోకి ఫిజియోథెరపీ సేవలు
- పట్టణంలో బస్తీ దవాఖానల ఏర్పాటు
- కొత్తగా 108 వాహనాలు రాక



నవజాత శిశు సంరక్షణ కేంద్రం

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. నాడు అరకొర వసతులు, మందులతో నడిచిన సర్కారు దవాఖానలను రాష్ట్ర ప్రభుత్వం బలోపేతం చేసింది. కొత్త భవనాలు, వైద్య పరికరాలతోపాటు డాక్టర్లు, సిబ్బందిని నియమించి కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దింది. భువనగిరిలోని జిల్లా కేంద్ర దవాఖాన సరికొత్తగా మారింది. 134 వైద్య పరీక్షలు చేసే డయాగ్నోస్టిక్ హబ్‌ను ఏర్పాటు చేసింది. నవజాత శిశు సంరక్షణ యూనిట్, డయాలసిస్ సెంటర్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఫిజియోథెరపీ సేవలను కూడా ప్రారంభించింది. నాడు సర్కారు దవాఖానకు రావాలంటేనే రోగులు భయపడే పరిస్థితి ఉండే. నేడు ఓపీతోపాటు ఇన్ పేషెంట్స్ సంఖ్య, డెలివరీలు, సర్జరీలు పెరిగాయి. కిడ్నీ రోగులకు డయాలసిస్ సెంటర్ ఎంతో ఉపయోగపడుతున్నది. గతంలో పెద్ద జబ్బు వస్తే హైదరాబాద్‌కు వెళ్లేవారు, ఇప్పుడు ఇక్కడే చూపించుకుంటున్నారు. భువనగిరి పట్టణంలో కొత్తగా 3 బస్తీ దవాఖానలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

– భువనగిరి అర్బన్, నవంబర్ 5

# కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలు కొనితెచ్చుకున్నట్లే



తుర్కపల్లి : వాసాలమర్రిలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

- రైతు బంధు, 24 గంటల కరెంట్ ఉండదు
- స్వరాష్ట్రంలో పల్లెలు అభివృద్ధి పథం
- కాళేశ్వరం జలాల రాకతో సస్యశ్యామలమైన బీడు భూములు
- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

2లో..

# కాంగ్రెస్‌కు తిరుగులేని దెబ్బ

బీఆర్ఎస్‌లో చేరిన కౌన్సిలర్‌తోపాటు జిల్లా నాయకులు

3లో..



కాంగ్రెస్‌కు చెందిన నాయకులు, కార్యకర్తలకు గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లోకి పెద్దఎత్తున చేరికలు కొనసాగుతున్నాయి. ఆదివారం భువనగిరి 34వ వార్డు కౌన్సిలర్‌తోపాటు డీసీసీ సెక్రటరీ, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు, మాజీ సర్పంచులు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకొన్నారు. అలాగే వలిగొండ మండలం వర్కట్‌పల్లికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, భూదాన్‌పోచంపల్లిలో పలు యూనియన్ సంఘాల నాయకులు, యువకులు బీఆర్ఎస్‌లో చేరారు.

– భువనగిరి అర్బన్/వలిగొండ/భూదాన్ పోచంపల్లి, నవంబర్ 5

## ఆసరా బంధువయ్యా.. నీకు వేలవేల దండాలయ్యా




రాజాపేటలో ప్రచారం రథంపై ఫ్లెక్సీలో ఉన్న సీఎం కేసీఆర్‌కు మొక్కుతున్న వృద్ధురాలు

ఓ మా దేవుడా.. ఆసరా బంధువు నీకు వేలవేల దండాలయ్యా. మా పేదింటి బిడ్డలకు దీనబాంధవుడవు.. నీవే మళ్లా గెలువాలయ్యా అంటూ ఓ వృద్ధురాలు సీఎం కేసీఆర్ ఫొటోకు మొక్కింది. రాజాపేట మండల కేంద్రంలో ఆదివారం ఎన్నికల ప్రచారానికి వచ్చిన బీఆర్ఎస్ ప్రచార రథంపై ఉన్న ముఖ్యమంత్రి ఫొటోను చూసిన ఆమె.. మా పెద్ద కొడుకులా మాకు పింఛన్ ఇస్తూ ఆసరాగా నిలుస్తున్నావని మొక్కుతూ కనిపించింది.

– రాజాపేట, నవంబర్ 5